


హైదరాబాద్ వార్త

## కుటుంబ కలహాలతో
# భర్త బలవన్మరణం

నాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త: ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యభర్తల మధ్య తలెత్తిన గొడవల కారణంగా భర్త ఉరివేసుకొని ఆత్యహత్యకు పాల్పడిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం. మల్లాపూర్ శక్తిసాయినగర్ ప్రాంతానికి చెందిన కావలి కుమార్(30) సరోజాతో గత 9 సంవత్సరాల క్రితం ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి ఒక 7 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఇదిలా ఉండగా ఆర్థిక సమస్యలతో పాటు ఇతర సమస్యలతో వారు తరుచుగొడవపడుతుండే వారు. ఈ క్రమంలో బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో
## గుర్తు తెలియని వృద్ధుడు మృతి

తార్నాక, ఆగస్టు 23 ప్రభాతవార్త: గుర్తు తెలియని వృద్ధుడిని కారు ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై.నరేష్ కథనం ప్రకారం మధ్యాహ్నం సమయంలో తార్నాక హెచ్‌పిపెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించుకున్న ఓ వ్యక్తి తిరిగి వెళ్లుతూ కారును నిర్లక్ష్యంగా నడిపి గుర్తు తెలియని వృద్ధుడు(65)ని ఢీకొట్టి పారిపోయాడు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వృద్ధుడిని ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. మృతుడి ఆచూకి కోసం పిఎస్‌లో సంప్రదించాలని ఎస్సై నరేష్ కోరారు.

## మాజీ సీఎం
## మర్రి చెన్నారెడ్డి కోడలు మృతి



సరళాదేవి మృతదేహానికి నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి

తార్నాక, ఆగస్టు 23 ప్రభాతవార్త: మాజీ సీఎం దివంగత మర్రి చెన్నా రెడ్డి కోడలు సరళాదేవి అనారోగ్యంతో తార్నాకలోని వారి నివాసంలో మృతి చెందారు. బిజేపీ నాయకులు, మాజీ మంత్రి మర్రి శశీధర్ రెడ్డి సోదరుడు మర్రి రవీందర్ రెడ్డి బార్య సరళాదేవి(70) మృతి విషయాన్ని తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి,బీజేపీ నాయకులు బండచంద్రారెడ్డి హుటాహుటిన తార్నాకలలోని వారి నివాసానికి చేరుకున్నారు. సరళాదేవి మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించారు. అనంతరం కిషన్ రెడ్డి మర్రి రవీందర్ రెడ్డి, శశీధర్ రెడ్డిలను పరమార్శించారు. వీరితో పాటు జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, వీరన్నతో పాటు పలువురు ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యుడు ముఠాగోపాల్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో భేటిఅయ్యారు. మూడవసారి తనకు అవకాశం కల్పించిన సిఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ వెంట తనయుడు ముఠాజైసింహ్ కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా తీసుకెళ్లాలని, చేసిన పనులను ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని సిఎం సూచించారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటి తలుపుతట్టాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించడంతో పాటు బిఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ఓటు 'కారు' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని సిఎం ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు వివరించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో వచ్చిన తనయుడు ముఠాజైసింహాను ఆశీర్వదించారు. మంచి భవిష్యత్తు ఉందని, పార్టీ సేవలను వినియోగించుకుంటుందని భరోసా ఇచ్చారు.

# అనుయాయులకే అందలం!

**జాబితా సిద్ధం చేసిన ఎమ్మెల్యేలు**

**బిఆర్ఎస్ కార్యకర్తలు, మద్దతుదారులకే పెద్దపీట**

**పలుచోట్ల వసూళ్లకు పాల్పడుతున్న చోటామోటా నేతలు**

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పైరవీలు షురూ అయ్యాయి. పలుచోట్ల అధికారపార్టీ నేతలు లబ్దిదారుల ఎంపిక సైతం చేస్తున్నారు. కలెక్టర్లన పర్యవేక్షణలో పూర్తి పారదర్శకంగా జరగాల్సిన ఇళ్లమంజూరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల కనుసన్నల్లో కొనసాగుతుందని విమర్శలు ఊపందుకున్నాయి. దీంతో ఏ పార్టీ అండదండలేని సామాన్యులకు గృహలక్ష్మీ పథకం కింద ఇళ్లు కట్టుకునే భాగ్యం దక్కే పరిస్థితి కనిపించడం లేదు. సొంతస్థలం ఉండి, ఇంటటి స్థలం నిర్మాణానికి ఆర్థిక స్థోమత లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రభుత్వం రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో గృహలక్ష్మీ పథకం అందించనునట్లు ప్రకటించింది. ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసి అప్లికేషన్లు సైతం తీసుకుంది. రూరల్ ఏరియాల్లో, కలెక్టర్, జిహెచ్ఎంసి పరిధిలో కమిషనర్ పర్యవేక్షణలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరిగేలా ఆదేశించింది. కానీ పూర్తిగా ఎమ్మెల్యేలు, ఆపార్టీ ముఖ్యనేతల సమక్షంలో జాబితా సిద్ధమవుతుండడం ఆందోళనకు గురిచేస్తుంది.




**నేతల చేతివాటం..** కొంతమంది నేతలు గృహలక్ష్మీ పథకాన్ని క్యాష్ చేసుకునేందుకు యత్నిస్తున్నారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసినా ఇళ్లు ఇప్పిస్తామని నమ్మబలికి ఆధార్, రేషన్, ఓటర్ కార్డులు, ఖాళీ స్థలానికి సంబంధించిన పత్రాలు సేకరిస్తున్నారు. ఒక్కో వ్యక్తినుంచి 30వేల నుంచి 50వేల వరకు కమీషన్ రూపంలో ముందే వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏవిధంగా చూసినా అధికార పార్టీ కార్యకర్తలకే ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

**ఎమ్మెల్యే ఒప్పుకుంటేనే..** గృహలక్ష్మీ పథకానికి ప్రజాప్రతినిధుల సిఫార్సు తప్పనిసరి అంటూ రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో రాజకీయంగా మరింత బలం చేకూర్చుతుంది. జిల్లా కమిటీ దరఖాస్తులను పరిశీలించిన లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా ప్రభుత్వం నిర్ణయం మేరకు ఆజాబితాకు ఎమ్మెల్యే ఆమోదం తప్పనిసరి అయ్యింది. ఇప్పటివరకు హైదరాబబాద్ జిల్లాలో 45వేలు, రంగారెడ్డి జిల్లాలో 24, వేలు, మేడ్చల్ 15వేల దరఖాస్తులు రాగా హైదరాబాద్‌లో 32వేలు, రంగారెడ్డిలో 15వేలు, మేడ్చల్‌లో 9వేల దరఖాస్తులను అధికారులు పరిశీలించారు.





చంద్రయాన్‌ను బిగ్ ఓపెన్ స్క్రీన్‌పై ఆసక్తిగా తిలకిస్తున్న ఓ.యూ విద్యార్థులు ప్రొఫెసర్లు

## బిగ్‌స్క్రీన్‌పై చంద్రయాన్ 3

తార్నాక, ఆగస్టు 23 ప్రభాతవార్త: చంద్రయాన్ 3ని ఎంతో ఆసక్తిగా ఓయు విద్యార్థులు సాయంత్రం ఆర్ట్సకాలేజ్ ఎదుట ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. చంద్రుడి దక్షిణ దృవంపై సాఫ్ట్ ల్యాండింగ్ సక్సెస్ కావడంతో ఒక్కసారిగా విదార్థులు, ప్రొఫెసర్లు కేరింతలు పెట్టి ఆనందం వ్యక్తం చేశారు.

## చంద్రయాన్ 3 విజయంతో పాతబస్తీలో ఉత్సవాలు



మదీనా సర్కిల్ మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చార్మినార్, ఆగష్టు 23 ప్రభాతవార్త : చంద్రయాన్-3 విజయవంతం కావటంతో బుధవారం సాయంత్రం పాతబస్తీ లోని పలు ప్రాంతాలలో ప్రజలు ఉత్సవాలు జరుపుకున్నారు. మదీనా సర్కిల్ మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. చంద్రయన్ 3 విజయ వంతం కావటంలో కృషి చేసిన ఇస్రో శాస్త్ర వేత్తలు, పరిశోధన సిబ్బందిని ప్రజలు,విద్యావేత్తలు అభినందించారు. ఘాన్సీ బజార్, కోకరివాడి, మదీనాతో పాటు వివిధ ప్రాంతాలలో ప్రజలు టపా కాయలు కాల్చి ఆనందోత్సాహాలతో మిఠాయిలు పంపిణీ చేశారు.

## 66స్థానాల్లో తెలంగాణ లేబర్ పార్టీ పోటీ

**రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ వెల్లడి**



హైదరాబాద్, ఆగస్టు 23,ప్రభాతవార్త: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ లేబర్ పార్టీ జిల్లాకి 3చొప్పున 66ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేస్తుందని తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షులు గొర్రె రమేష్ ప్రకటించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్నివర్గాల జనాభా ప్రాతిపాధికన సీట్లు కేటాయిస్తుందన్నారు. మహిళలకు సాధ్యమైనంత ఎక్కువ సీట్లు కేటాయిస్తామన్నారు. తెలంగాణ లేబర్‌పార్టీకి కామన్‌సింబల్ కేటాయిలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేసుకున్నామ న్నారు. అన్ని రాజకీయ పార్టీలల్లో ఏపార్టీ ఎవరికిస్తుందో చూసిన తర్వాత లేబర్‌పార్టీ అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం సీట్లు కేటాయిస్తుం దన్నారు. ఈకార్యక్రమంలో లేబర్‌పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టను మోడల్ డివిజన్‌గా మారుస్తా

**అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



అడ్డగుట్టలో రూ.1.40 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 23 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీని సర్వతో ముఖాబివృద్ధికి నిరంతరం పనిచేస్తున్నామని, ఆసియాలో అతి పెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్టను మోడల్ డివిజన్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. అడ్డగుట్ట డివిజన్‌లోని ఆజాద్‌చంద్రశేఖర్ నగర్, అడ్డగుట్ట ఏ,బి,సి,డి, రియోపాయింట్, ఎమ్మార్వో ఆఫీస్, సాయినగర్, తుకారాంగేట్, కొండారెడ్డి నగర్, వడ్డెర బస్తీ, పరిసర ప్రాంతాల్లో రూ.1.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి డిజి.ఎం.క్రిష్ణ, ఏఈలు శ్రవంతి, వేణు, బిఆర్ఎస్ నాయకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూపం మహాసభని విజయవంతం చేద్దాం

ధర్నాచౌక్, ఆగస్టు 23, ప్రభాతవార్త: త్వరలో జరగబోయే మాదిగల విశ్వరూపం మహాసభను మాదిగలు, మాదిగ ఉపకులాలు విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మందకు మార్ పిలుపు నిచ్చారు. బుధవారం కవాడిగూడలో మాదిగల విశ్వరూపం మహాసభ సన్నాహక సమావేశం ఎంఎస్‌పీ ముషీరాబాద్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేసించి మందకుమార్ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ఆదేశాలను అనుసరించి, ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ 30 లక్షల మంది మదిగలతో నిర్వహిస్తున్న విశ్వరూపం మహాసభకి తరలి వచ్చేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో జున్ను రవి మాదిగ, మంథని సామెల్ మాదిగ, దుర్గాప్రసాద్‌మాదిగ, చిలక ఎల్లయ్య మాదిగ, గిన్నారపు శ్యాంరావుమాదిగ, తాండ్ర మురళి మాదిగ, ఇందూరి నరేష్ మాదిగ, జగదీష్ మదిగ, రోషిని, అశోక్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ల ఎంపికలో
## కురుమలను చిన్నచూపు చూస్తున్నారు

**తెలంగాణ కురుమ సంగం ఉపాధ్యక్షులు కొశిక శ్రీనివాస్‌రావు**

బేగంబజార్, ఆగస్టు 23 ప్రభాతవార్త: కురుమ కులస్తులకు రాజకీయంగా చట్ట సభలో ఎమ్మెల్యే టిక్కెట్ల కేటాయింపుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వవని పార్టీలకు కురుమలంతా ఏకతాటిపై వచ్చి భూస్థాపితం చేస్తామని తెలంగాణ కురుమ సంగం ఉపాధ్యక్షులు కొశిక శ్రీనివాస్‌రావు,మిర్రర్ శ్రీనాథ్,మాధారం కృష్ణలు హెచ్చరించారు.ముస్లీంజంగ్‌పూల్ సమీపంలోని కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 40లక్షలపైగా జనాభా ఉన్న కురుమలకు టిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 స్థానాల్లో ఒక సీటు కూడ ఇవ్వకపోవడం తమ కులాన్ని చిన్న చూపు చూడటమేనని వారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కేవలం తమ కులానికి పెద్ద అయిన యెగ్గే మల్లేశంకు ఎమ్మెల్సీ కట్టబెట్టి చేతులు దులుపుకున్నారన్నారు.ఈ విషయంపై యెగ్గే మల్లేశం స్పందించి బిఆర్ఎస్ పార్టీ కురుమలకు చేసిన అన్యాయంపై అధికారంగా తీవ్రంగా ఖండించాలని వారు డిమాండ్ చేశారు.త్వరలో బిజెపి,కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్న నేపథ్యంలో జనాభా ప్రకారం 5 ఎమ్మెల్యే టిక్కెట్,2 ఎంపి సీట్లలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తమకు ప్రాధాన్యత ఇచ్చిన రాజకీయ పార్టీలను 33 జిల్లాలో పర్యటించి తమ కురుమ కులస్థుల ఓట్లతో అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. తమకు టిక్కెట్లు ఇవ్వని పార్టీలకు గుణపాఠం చెబుతామన్నారు.గోషామహల్ నియోజకవర్గం నుండి బెజ్జిని శ్రీనివాస్‌కురుమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కురుమసంఘం నాయకులు సురేష్,దేవర చంద్రశేఖర్,సిహెచ్. బాలగోపాల్,అడికె సంతోష్,రావులమాణిక్‌ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## జిమ్నాస్టిక్స్‌లో నిష్కా అగర్వాల్ బంగారు పతకం



హైదరాబాద్, ఆగస్టు 23,ప్రభాతవార్త: నగరంలోని గౌడియం స్పోర్టోపియా స్కూల్‌కు చెందిన విద్యార్థి నిష్కా అగర్వాల్ ఈజిప్టులోని కైరోలో జరిగిన 3వ ఫారోకప్ 2023లో బంగారు పథకాన్ని గెలుచుకుంది. నిపుణులైన మిస్టర్ మనోజ్ రానా వద్ద కోచింగ్ పొందిన నిష్కా అంకిత భావం, అవిశ్రాంతమైన ప్రయత్నాలు ఆమె అసాధారణ విజయాన్ని తెచ్చిపెట్టాయి. 15ఏళ్ల నిష్కా గతేడాది కేరళలో జరిగిన జూనియన్ నేషనల్స్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్‌ను సాధించడం ద్వారా జాతీయ వైదికపై తన ఉనికిని చాటింది. దీంతో ఫారోస్ కప్‌లో విజయం ఆమె గ్లోబల్ స్పాటలైట్‌కు దారితీసింది.



కంటోన్మెంట్ అసెంబ్లీ సీట్‌ను దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురుకు కెటాయించినందుకు కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య మంత్రి కేసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న లాస్య, తల్లి గీత, సోదరి నివేదిత

## స్టీల్‌బ్రిడ్జ్ వద్ద వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు

**గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో స్టీల్‌బ్రిడ్జ్ ద్వారా స్థానిక ప్రజలెదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించడం జరిగిందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం గాంధీనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ బ్రిడ్జ్ పూర్తయి ప్రారంభించిన తర్వాత కూడా అశోక్‌నగర్ నుంచి ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వరకు ఉన్న వ్యాపారస్తుల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రస్తావించానని, స్థానికుల విజ్ఞప్తుల మేరకు పార్కింగ్ స్థలాలను, పాదచారులకు ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయాలన్నారు.






## ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్: మంత్రి తలసాని



బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ తాతాచారి కాలనీ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట ఆగస్టు 23,ప్రభాతవార్త : ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని,పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖరరావు ఎన్నో వినూత్న పధకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కే సీ ఆర్ కే దక్కుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.గడచిన 4రోజులుగా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే పాదయాత్ర ముగింపు సందర్భంగా డివిజన్ పరిధిలోని శ్యాంలాల్ బిల్డింగ్ తాతాచారి కాలనీ గ్రౌండ్ లో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి తలసాని మాట్లాడుతూ మాధవరం కృష్ణారావు బేగంపేట లో ఏళ్ల తరబడిగా స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి 5కోట్ల రూపాయల వ్యయంతో ధనియాల గుట్టలో మహాపరినిర్వాణ నిర్మించడం అభినందనీయమన్నారు.మాధవరం కు తన పూర్తి మద్దతు ఉంటుందని మంత్రి తలసాని అన్నారు.పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ ప్రజలు తనను ఆదరించారని,అందుకే వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా రోడ్ల నిర్మాణం,డ్రైనేజీలైన్ల ఏర్పాటు,తాగునీటి సరఫరా కోసం నూతన పైప్ లైన్లు ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేసామని,కూకట్‌పల్లి నాలా పరివాహక బస్తీల్లో నాలా నీరు బస్తీల్లోకి రాకుండా పటిష్ట మైన చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో మరో సారి తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి,డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్,బీఆర్ ఎస్ నాయకులు టి.శ్రీహరి, ప్రధాన కార్యదర్శి జి.నరేష్,సి,సత్యనారాయణ,కెంబాసారం సురేష్,అరీఫ్, గోవింద్ బస్తీ వాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బేగంపేట ఏసీపీ వి.వి.ఎస్ రామలింగరాజు నేతృత్వంలో ఇన్స్‌పెక్టర్ జుట్టు భాస్కర్ వారి సిబ్బంది పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.

## సమ సమాజ సామ్యవాద భావుకుడు మగ్దూం మొయినుద్దీన్

**మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి**



నివాళులు అర్పిస్తున్న మాజీఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, కళావిఎస్ జనార్ధనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: నైజామ్ నవాబ్ పాలనను భూస్వామ్య పెత్తందారులను వ్యతిరేకించి పోరాడిన మగ్దూం మొయినుద్దీన్ సమసమాజ సామ్యవాద భావకుడు అని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర నాయకుడు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలలో భాగంగా ముగ్దూం మొయినుద్దీన్ సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్మిక సంఘాల నాయకుడిగా వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన మొయినుద్దీన్ ఉర్దూ భాషలో గొప్ప కవి అని, ఆయన సాహిత్యం ఇతర భాషలలోకి అనువదించబడి గుర్తింపు పొందాయని అన్నారు. కమ్యూనిస్ట్ సిద్ధాంత బుద్ధుడిగా జీవితం నేటి తరాలకు ఆదర్శనీయమన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ట చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లా డుతూ మొయినుద్దీన్ పేరును సిపిఎం పార్టీ భవనానికి పేరు పెట్టడం సముచితంగా ఉందన్నారు. ఆయన కళలు కన్న మత సామరస్యం సమత భావన సాకారం కావాలని, ఆయన ఆలోచనలు కొనసాగిద్దాం అని కోరారు. ప్రముఖ సాహితీవేత్త రమణ వెలమకన్ని మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మొయినుద్దీన్ ఉన్నత విద్య అభ్యసించి కళాశాల ఉపన్యాసకుడిగా, కవిగా, ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, ఎమ్మెల్యేగా ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో సూరిభగవంతం ట్రస్ట్ స్థాపకుడు ఎస్.బి.రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం : మధు గౌడ్

అడ్డగుట్ట, ఆగస్టు 23 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్‌కు అవకాశం కల్పించినందుకు ముఖ్య మంత్రి కేసిఆర్‌కు అభినందనలు తెలుపడంతో పాటు పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అడ్డగుట్ట డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తాటిపాముల మధు గౌడ్ తెలిపారు. బుధవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మధు గౌడ్ మాట్లాడుతూ అడ్డగుట్ట అభివృద్ధికి కనీ,వినీ ఎరుగని రీతిలో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో 70 వేల పై చిలుకుతో గెలిపించేందుకు ఛాయశక్తుల కృషి చేస్తామన్నారు.

## ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచి పర్మినెంట్ చేయాలి

**టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం**



సమావేశంలో మాట్లాడుతున్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 23, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే కార్మికులకు జీతాలను పెంచి పర్మినెంట్ చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం డిమాండ్ చేశారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ కార్యాలయం లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న కార్మికులకు మద్దతుగా వారి జీతాలు పెంచి, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ టిపిసిసి అధికార ప్రతినిధి, పిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం నిరసర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 23, ప్రభాతవార్త : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సనత్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందాలని బుధవారం శ్రీ బల్కంపేట ఎల్లమ్మ తల్లికి కొమురవెల్లి మల్లికార్జున ఆస్వామి సోదరుడైనందున స్వామివారికి వెండి రాఖీ బహూకరించడానికి కొమురవెల్లికి బయలుదేరిన శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ట్రస్ బోర్డు సభ్యులు పుష్పలత, ఆంజనేయులు యాదవ్, గిరి యాదవ్, రోజారెడ్డి, గౌతమ్‌రెడ్డి, అనిల్, యాదగిరి గుప్త, సరాఫ్ సంతోష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ సనత్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయమని, ఆయన గెలుపుకు నిదర్శనం నియోజకవర్గ అభివృద్ధి పనులేనని అన్నారు.

## పేదలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

**తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల కమిషన్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఏడెల్లి అజయ్‌కుమార్**



రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

ధర్నాచౌక్, ఆగస్టు 23, ప్రభాతవార్త: నిరుపేదలకు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని బీజేపీ ఎన్నికల కమిషన్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఏడెల్లి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా పేదలకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు నిష్పక్షపాతంగా ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అంబర్‌పేట్ బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గం ఆధ్వర్యంలో గోల్నాక చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు



గోషామహల్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు అందచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు సికె మూర్తి

గోషామహల్, ఆగస్టు 23ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఖరారు చేసేందుకు కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి నాయకులకు గాంధీభవన్‌లో ధరఖాస్తులను అందచేస్తున్నారు. బుధవారం టిపిసిసి ప్రతాప్‌రెడ్డికి గోషామహల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎ.బ్లాక్ అధ్యక్షులు సి.కె.మూర్తి కుమార్తె రమ్య చేతుల మీదుగా ధరఖాస్తు ఫారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ అశోక్, గోవర్ధన్, జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్, అశోక్‌యాదవ్, అరవింద్, సంజయ్, కైలాష్‌సింగ్, పాండు, అరుణ్‌సింగ్ పాల్గొన్నారు.

## పురస్కారాలు ప్రోత్సాహాన్ని అందిస్తా

**ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి**

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: పురస్కారాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. అభినందన సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ ఇ.భవానీ ఆధ్వర్యంలో 'అభినందన కల్చరల్ ఎక్సెలెన్సీ అవార్డు'ల ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.గోపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ పురస్కారాలను సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, లేఖిని సాహితీ సంస్థ అధినేత్రి అత్తలూరి విజయలక్ష్మి, సాధాన సాహితీస్రవంతి అధినేత సాధన నరసింహాచార్య, మానస ఆర్ట్స్ థియేటర్స్ స్థాపక కార్యదర్శి రఘుశ్రీలకు అందించి గౌరవించారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

ధర్నాచౌక్, ఆగస్టు 23, ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పాడి, మత్స్య, పశుసంవర్ధక, సినిమాటో గ్రఫీశాఖా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధ వారం ముషీరాబాద్ కాశిశ్ ఫంక్షన్ హాల్ నందు బీసీ బందు పథకం ద్వారా ఎంపిక అయిన లబ్ది దారులకు చెక్కులను ఆయన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభివృద్ధికోసం, కుల వృత్తులను ప్రోత్సహించే విధంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం బీసీలకు, ఎంబీసీలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ బీసీ బందు కుల వృత్తుల వారికి ఒక వరమని అన్నారు. అర్హులైన బీసీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 90 మందికి లక్ష రూపాయల చొప్పున చెక్కు లను వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, డీఐసీ మేనేజర్ పవన్ కుమార్, ముషీరాబాద్ ఎమ్మార్వో వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, డిపిఓ సుధాకర్‌రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, వల్లాల శ్యాం యాదవ్, రావులపాటి మోజెస్, రాకేష్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, నర్సింగ్ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నాంపల్లి అసెంబ్లీ సీటు ముదిరాజ్‌లకు కేటాయించాలి

**సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేసిన ముదిరాజ్ సంఘం**



సమావేశంలో మాట్లాడుతున్న కోమల రవిముదిరాజ్

సైఫాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో 44 శాతం ఉన్న ముదిరాజ్ సామాజికవర్గానికి బిఆర్ఎస్ పార్టీ ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో సీటు కేటాయించలేదని, కనీ సం నాంపల్లి నియోజవర్గం సీటును కేటాయించాలని పార్టీ అధిష్టాన వర్గానికి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోమల రవిముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశామని, అలాగే సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేస్తామన్నారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభ కలిగిన ముదిరాజ్ కులస్తులకు ఒక్క అసెంబ్లీ సీటు కూడా కేటాయించకపోవడం అన్యాయమన్నారు. తాను టిఆర్ఎస్ పార్టీ అవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ విశేషమైన సేవలు అందించానని, ఇంతవరకు ఏలాంటి పదవిని తీసుకోలేదని అశించలేదన్నారు. ఈ నాంపల్లి సీటును తనకుగాని, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగాని కేటాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకు లు శాంతిప్రియముదిరాజ్, అవినాష్‌ముదిరాజ్, కృష్ణముదిరాజ్, వినోద్‌ముదిరాజ్ ఉన్నారు.

## బీసీ బంధు చెక్కుల పంపిణీ



జూబ్లీహిల్స్ నియోజకర్గంలో బీసీ బంధు పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

యూసుఫ్‌గూడ, ఆగస్టు 23, ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మంత్రి తలసాని శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కలెక్టర్ అనుదీప్ ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ కులవృత్తులకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆశన్న, నోడల్ ఆఫీసర్ పద్మ, స్థానిక కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్యరావు, సంగీత యాదవ్, డివిజన్ అధ్యక్షులు సంజీవ, ప్రదీప్, అప్పుఖాన్, సంతోష్, కృష్ణమోహన్, నాయకులు విజయసింహా, సిరాజ్, షరీఫ్ తదితరులు పాలొన్నారు. లబ్దిదారులైన ఎస్ఆర్‌టీ గట్టుపల్లి నాగార్జున, వీరేష్‌కు రూ.లక్ష చెక్కును మంత్రి తలసాని, ఎమ్మెల్యే గోపీనాథ్ అందించటంతో ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం బిసి పథకాన్ని ప్రవేశపెట్టారు

**లబ్ధిదారుల తరపున కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన వెంకటేష్**



లబ్ధిదారునికి బిసి బంధు ఒక లక్ష రూపాయల చెక్కును అందజేస్తున్న తలసాని, కాలేరు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా ఇంకా బిసిలు ఆర్థికంగా ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన 'బిసి బంధు' పథకం అమలు చేసి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర బిసిల అభివృద్ధి శాఖ ద్వారా బిసి కులవృత్తి దారులకు ఒక లక్ష రూపాయలు గ్రాంట్ రూపంలో అందించే బిసి బంధు చెక్కులను బుధవారం కాచిగూడలోని తుల్జాభవాని ఆలయంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి అంబర్‌పేట నియోజకవర్గం లబ్ధిదారులకు అందజేశారు. కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం బిసిలకు పూర్తిగా అండగా ఉంటుందని చెప్పారు. బిసిల్లోని ప్రధానమైన కులాలు నాయీబ్రాహ్మణ, రజక, ఉప్పర, సాగర, కుమ్మరి, శాలివాహన, అవుసుల, కంసాలి, కమ్మరి, కంచరి, వడ్ల, వడ్రంగి, శిల్పులు, కృష్ణబలిజ, పూసల, మేదర, వడ్డెర, ఆరెకటిక, మేరా, ఎంబిసి ఈ బిసి బంధు పథకానికి అర్హులని వివరించారు. తెల్లరేషన్ కార్డులు కలిగిన వారు 2021 ఏప్రిల్ ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు కలిగిన వారు రెండు పాస్‌పోర్టు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బిసి బంధు పథకాన్ని తీసుకువచిచన కెసిఆర్‌కు ఆయన లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హిమాయత్‌నగర్ ఎంఆర్ఓ సంధ్యారాణి, అంబర్‌పేట ఎంఆర్ఓ బిక్షపతి, యుసిడి పిఓ రజని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి అండగా ఉంటుంది : మర్రి రాజశేఖర్ రెడ్డి



ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

తిరుమలగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి తిరుమలగిరి వీకర్ సెక్షన్‌కు చెందిన మారుతీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక మాజీ బోర్డు సభ్యులు ప్యారసాని శ్యామ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన సహకారంతో రూ.60 వేల చెక్కును సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించినట్లు శ్యామ్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి రాష్ట్ర ముఖ్య మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, వినేయ్, బిఆర్ఎస్ పార్టీ విభాగం ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, సతీష్‌లతో పాటు శ్యామన్న యువసేన పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కంటోన్మెంట్..** పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. 1వ వార్డు పెన్షన్‌లైన్‌కు చెందిన షేక్ లాయాజ్‌కు మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.44 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం ఆయన చేతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు హసీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## షోరూమ్‌లపై ఎగబడి ఆటో యూనియన్‌ల పరువు ప్రతిష్టలను దెబ్బతీయరాదు

సైఫాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: కొంత మంది ఏజెంట్లు ఆటో యూనియన్ నాయకులమని పేర్లు చెప్పుకుంటూ బజాజ్ కంపెనీ షోరూంలపై ఎగబడి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, దీంతో ఆటో యూనియన్‌ల పరువు ప్రతిష్టలు దెబ్బతింటున్నాయని తెలంగాణ ఆటో జెఎసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొంత మంది ఏజెంట్లు యూనియన్ నాయకులుగా చెప్పుకుంటూ బజాజ్ షోరూంలకు వెళ్ళి ఆటోలను బ్లాక్ మార్కెట్‌లలో విక్రయిస్తున్నారని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాస్తావానికి షోరూంలలో బ్లాక్ మార్కెట్ జరగకపోయిన షోరూంల యాజమాన్యాలపై దుష్ప్రచారం చేస్తున్నారని జెఎసి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కొంత మంది ఫైనాన్సర్ల డీలింగ్ మధ్య దళారులు చేసే తప్పుడు పనుల వల్ల షోరూంల యజమానులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. షోరూంలలో ఆటోల కొరత ఉండటం వల్ల కొంత మంది ఫైనాన్సర్లు ఆ కొరతను అవకాశంగా తీసుకుని ముందుగా ఆటోలు కొనుగోలు చేసి బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నవారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు.

## అవినీతి పరులకు మళ్లీ బీఆర్ఎస్ టిక్కెట్లు

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



ధర్నాచౌక్, ఆగస్టు 23, ప్రభాతవార్త: డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు పథకాలలో లక్షలు వసూలు చేసుకున్న అవినీతి పరులకు మళ్లీ బీఆర్ఎస్ టిక్కెట్లు ఇవ్వటమంటే అవినీతిని ప్రోత్సహించటమేనని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ బందు పేరుతో కొన్ని కులాలకు ప్రాధాన్యతనిచ్చి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని, బీసీ బందు, మైనారిటీ బందు కేవలం ఎన్నికల నాటకం తప్ప పేదలపై ప్రేమ కాదని అన్నారు. కూతురు కవితను ఢిల్లీ మద్యం కేసు నుండి కాపాడుకోవటానికి బీజేపీతో కలసి ఎన్నో ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై ఢిల్లీలో ధర్నా చేసిన కవిత తెలంగాణలో మహిళలకు కనీసం పది శాతం కూడా ఇవ్వకుంటే ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. రెడ్లకు సీట్లు ఎక్కువ ఇవ్వకపోతే ఎక్కడ తిరగబడతారో అని భయపడి రెడ్లకు సీట్లు ఎక్కువ ఇచ్చారని, కేసీఆర్ అనుసరిస్తున్న అగ్రకుల అహంకార ధోరణి ప్రజలు ఇప్పుడిప్పుడే గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, యువత అధ్యక్షులు శ్యాం సుందర్ పాల్గొన్నారు.

## సాహిత్యవికాస రచనలకు సారస్వత పరిషత్తు పెద్దపీట



పురస్కార గ్రహీతలతో శివారెడ్డి, చెన్నయ్య, రామారావు

నాంపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త : తెలంగాణ సాహిత్య వికాసానికి దోహదపడే రచనలకు తెలంగాణ సారస్వత పరిషత్తు సముచితస్థానంతో పెద్దపీట వేస్తుందని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. సారస్వత పరిషత్తు గత 80ఏళ్లుగా సాహిత్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ 2015లో ఆంధ్ర సారస్వత పరిషత్తును తెలంగాణ సారస్వత పరిషత్తుగా పేరుమార్పు చేసిన తర్వాత సంపూర్ణంగా తెలంగాణ సాంస్కృతిక వికాసానికి అంకితమైందని తెలిపారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన 6గురు ప్రముఖులకు పరిషత్తు తరఫున విశిష్ట అతిథులు డా. ముదిగంటి సుజాతారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, డా. పి.సుమతీ నరేంద్ర, ఆర్.లక్ష్మీరెడ్డి, డా. సి.వసుంధరారెడ్డి తదితరులతో కలిసి ధర్మనిధి సాహిత్య పురస్కారాలను ప్రదానం చేశారు. సభకు స్వాగతం పలికిన అనంతరం శివారెడ్డి ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ సాహితీ పురస్కారం కాసుల ప్రతాపరెడ్డికి; ఆలూరి బైరాగి సాహితీ పురస్కారం సిద్ధార్థకు; ఆచార్య పాకాల యశోదారెడ్డి సాహితీ పురస్కారం డా. తండెళ్ల శ్రీదేవిరెడ్డికి; డా. వానమమామలై వరదాచార్య సాహితీ పురస్కారం ఆచార్య ఫణీంద్రకు; డా. చింతపల్లి వసుంధరారెడ్డి జానపద విజ్ఞాన పురస్కారం ఆచార్య పాకనాటి జ్యోతికి ప్రదానం చేశారు.

## కురుమలను విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ

**కురుమ యువచైతన్య సమితి**



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న గొరిగె నర్సింహ్మ, కుండె వెంకటేష్, శ్యాం కురుమ

హైదరాబాద్, ఆగస్టు 23,ప్రభాతవార్త: రాష్ట్ర జనాభాలో 14శాతం ఉన్న కురుమలకు బిఆర్ఎస్ పార్టీ ఒక్కసీటు కేటాయించకుండా విస్మరించిందని దీన్ని ఖండిస్తున్నామని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ్మ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండె వెంకటేష్, బిసి సంఘం యూత్ ప్రెసిడెంట్ కనకాల శ్యాంకురుమతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ టికెట్ల కేటాయింపుపై పునరాలోచన చేయాలన్నారు. తమ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న జనగాం, మక్తల్, వేములవాడ, ఆలేరు, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, సనత్‌నగర్, నారాయణపేట్, కొడంగల్, పటాన్‌చెర్వు, గద్వాల్, నాగర్ కర్నూల్ సీట్లను కురుమలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో కోశిక శ్రీనివాస్‌కురుమ, కానుగంటి వెంకటేష్ కురుమ, కోల్లు రమేష్ కురుమ, కొత్తూరి చంద్రమౌళి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి గంగపుత్ర సంఘం పాలాభిషేకం

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: చిక్కడపల్లి గంగపుత్రసంఘం(బెస్త) అధ్యక్షుడు గుండు జగదీశ్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గాంధీనగర్ డివిజన్‌లోని సంఘం కార్యాలయం వద్ద ఈ కార్యక్రమంజరిగింది. గంగపుత్ర సామాజికివర్గానికి చెందిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు మరోసారి ఇక్కడి నుంచి పోటీ చేసే అవకాశం కల్పించిన కెసిఆర్‌కు ఈ వర్గాలు రుణపడి ఉంటాయని అన్నారు.

## సఫాయి కార్మికుల డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి



మహాలక్ష్మీరామన్‌గౌడ్‌కు వినతి అందజేస్తున్న కార్మికులు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: జిహెచ్ఎంసికి చెందిన సఫాయి కార్మికుల చేస్తున్న సమ్మెలకు హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం కార్మికులు చేపట్టిన ర్యాలీలో ఆమె కూడా పాల్గొన్నారు. ర్యాలీ హిమాయత్‌నగర్ నుంచి జిహెచ్ఎంసి కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కార్మికులు ఆమెకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని కోరారు. కార్మికులకు న్యాయం జరిగేంతవరకు బిజెపి అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం ఆమెను జిహెచ్ఎంసి కార్యాలయంలోకి వెళ్ళనించి పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ స్టేడియంకు తరలించారు. కాగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్‌గౌడ్ గోషామహల్ స్టేడియంకు వెళ్ళి కార్మికులను విడిపించారు.

## కంటోన్మెంట్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న పిడమర్తి రవి

కంటోన్మెంట్, ఆగస్టు 23 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు టికెట్ కెటాయించాలని ఎస్సీకార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి బుధవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో తనకు కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కెటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్, మారుతీ గౌడ్, రాంబాబు, ఎండి.అస్గర్, ఆనందం, సత్యనారాయణ, స్వరూప, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన చార్మినార్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు

చార్మినా ర్,ఆగస్టు 23 ప్రభాతవార్త : పాతబస్తీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బుధవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సనత్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా వారు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సుంకరి రవీందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని తెలిపారు. బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మైలార్‌దేవ్‌పల్లి పోలీసుస్టేషన్ నూతన భవనం ప్రారంభం




మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా రెడ్డిలు ఈ నెల 24వ తేదీ గురువారం ఉదయం 11.30 గంటలకు ప్రారంభించనున్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి 2010సంవత్సరంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏర్పడింది. కాగా రెండు సంవత్సరాలలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ కొత్త భవనాన్ని నిర్మించారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయంతో జి ప్లస్ రెండు అంతస్తులలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొనున్నారని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిఐ పి.మధు తెలిపారు.


**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM I ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI**
**O.S.No: 474 OF 2021**

Between:
**Eslavath Hari Naik** ...Plaintiff
And
**Smt. B. Purnima** ....Defendant

To,
**Smt. B. Purnima,** W/o. B.Veeresh Gupta, Age:49 years, Occ: Housewife, R/o. H.No.1-4-60, Opposite Fair View Apartments, Street No.8, Habsiguda, Hyderabad. **(DEFENDANT)**

Please take notice that the above said Plaintiff i.e., Eslavath Hari Naik has filed the above said suit for Perpetual Injunction against the Defendant i.e., Smt. B. Purnima. The above suit is posted to **29-09-2023** for your appearance.

Hence you are hereby required to appear before the Hon'ble I Additional Junior Civil Judge cum I Additional Metropolitan Magistrate court on **29-09-2023 at 10.30 A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

*(By order of the Hon'ble I Additional Junior Civil Judge cum I Additional Metropolitan Magistrate, Medchal-Malkajgiri District At: Malkajgiri)*

**VIJAY ASHRITH**
**T. SANDHYA RANI**
**Advocates**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II HYDERABAD**
Triveni Complex, 1st Floor, Palace Heights, Abids, Hyderabad

**Between:** **O.A.No.325 /2023**
**STATE BANK OF INDIA**
(PBB Vasundhara Jubilee)
Punnaiah Plaza, Road No.2,
Banjara Hills, Hyderabad - 500034
Represented by its Chief Manager
Smt. K.Sreelatha, W/o. Sri. Koteswar Rao,
Aged 48 years, R/o.Hyderabad
**.... Applicant-Bank**
**And**
**Sri. KOLLIPAKA SRINIVAS**
S/o. Sri. Shekaram, R/o. H. No. 6-3-609/18,
KRANTHI AVENUE APARTMENTS,
Anand Nagar Colony, Khairatabad,
Near Apollo Pharmacy, Hyderabad-500004
**.... Defendant**

Please take notice that the above mentioned Applicant-Bank has filed the above mentioned suit against you for recovery of the suit amount of **Rs.21,33,955-00** Ps ( Rupees: Twenty One Lakh Thirty Three Thousand Nine Hundred Fifty Five Only) along with Application costs, expenses etc and as both of you and as the summons could not be served on you, the Hon'ble Debts Recovery Tribunal has ordered to issue the notice through paper publication as substituted service.

Therefore you are hereby summoned to appear before the above mentioned Hon'ble at 1st FLOOR TRIVENI COMPLEX. ABIDS. HYDERABAD on **29-09-2023 at 10-30 A.M** or within 30 days from the date of publication either in person or through an advocate. If you fail to appear on the day and time mentioned herein, the case will be heard and decided EXPARTE .

By Order Of The Tribunal
Hyderabad, Dt. 14-08-2023
Sd/- **Y.Venkataramana**
Counsel for Applicant-Bank

**IN THE COURT OF THE HON'BLE IV ADDL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT LB NAGAR**
**I.A.No.329 of 2022**
**IN**
**O.S.No.362 of 2022**

**Between:**
Mohd Akbar
**...Petitioner/Plaintiff**
**AND**
Mr.Mohd.Haji Khan, S/o. Mohammed Chotu Khan, Aged about: 35 Years, Occ: Business, R/o. Plot No.18/c, Mahmood Nagar, KishanBagh, Hyderabad, Telangana.
**...Respondent/Defendant**

**NOTICE**

Please take notice that the above named Petitioner/ Plaintiff has filed the above said Petition in the above said Suit and you were arrayed as Respondent in the above said IA and that the said IA along with Suit is posted on 27-09-2023. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 27.09.2023 at 10.30 A.M either in person or through yourr advocate, failing which the matter will be decided in yourabsence on the material available on record before the Hon'ble Court.

//By Order of the Hon'ble Court//
**M/s.SURESH SHIV SAGAR,**
Advocate
(Off:5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.)

**IN THE COURT OF THE HON'BLE IV ADDL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT LB NAGAR**
**O.S.No.362 of 2022**

**Between:**
Mohd Akbar
**...Plaintiff**
**AND**
Mr.Mohd.Haji Khan, S/o. Mohammed Chotu Khan, Aged about: 35 Years, Occ: Business, R/o. Plot No.18/c, Mahmood Nagar, KishanBagh, Hyderabad, Telangana.
**...Defendant**

**NOTICE**

Please take notice that the above named Plaintiff has filed the above said Petition in the above said Suit and you were arrayed as Defendant in the above said and that the said Suit is posted on 27-09-2023. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 27.09.2023 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//By Order of the Hon'ble Court//
**M/s.SURESH SHIV SAGAR,**
Advocate
(Off:5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.)

# సేవ్ ఎల్‌బినగర్ పేరుతో బిజెపి 48 గంటల నిరసన దీక్ష


## ప్రజా రక్షణ మరిచిన బిఆర్ఎస్ సర్కార్, మత్తులో తూగుతున్న యువత



నిరసన దీక్షలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు, చిత్రంలో సామ

**మన్సూరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువత మత్తుకు బానిసలై నేరాలు చేస్తూ జైళ్ల పాలవుతుంటే బిఆర్ఎస్ సర్కార్ మాత్రం ఆదాయమే ధ్యేయంగా వ్యవహరిస్తుందని, నగరంలో 24 గంటలపాటు మద్యం, గంజాయి, డ్రగ్స్ విక్రయాలతో యువత నేరాలు చేస్తున్న నివారణ చర్యలు తీసుకోకపోవడం దారుణ వైఫల్యమని మధ్యప్రదేశ్ బిజెపి ఇంచార్జ్ మురళీధర్‌రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి దుయ్యబట్టారు. సేవ్ ఎల్‌బినగర్ పేరుతో పాటు నందనవనంలో అత్యాచారానికి గురైన బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేయాలని కోరుతూ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్ చౌరస్తాలో సుమారు 300 మందికి పైగా మహిళలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి 48 గంటల పాటు నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రహిత తెలంగాణతోపాటు ఎల్‌బినగర్‌ను కూడా మార్చాలని డిమాండ్ చేశారు. ఎల్‌బినగర్‌లో ఇటీవల ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయని, ఎల్‌బినగర్ పూర్తిగా మత్తుతో ఊగుతూన్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మీర్‌పేటలో బీర్‌బాటిల్ కోసం హత్య జరగిందిని, అదేవిదంగా మన్సూరాబాద్‌లో మద్యంమత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ జరిగి హత్య చేయడం జరిగిందని, నందనవనంలో గంజాయి మత్తులో మైనర్ బాలికపై అత్యాచారం వంటి వి జరుగుతుంటే ఎల్‌బినగర్ ఎమ్మెల్యే ఎందుకు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న యువత చెడు మార్గంలో నడవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు సైతం అధికార పార్టీ నాయకుల చెప్పు చేతల్లో ఉండడం సిగ్గుచేటన్నారు. మహిళలరక్షణతో పాటు ప్రజా సంక్షేమమే మరిచిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధి చెపుతారని వారు పేర్కొన్నారు. వెంటనే ఇలాంటి మత్తు విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని లేకుంటే బిజెపిఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎంఎల్‌సి రవికుమార్, కొత్త రవీందర్ గౌడ్, వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, విజయ్‌కుమార్, కృష్ణవేణి, గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి



పారిశుద్ధ కార్మికులకు మద్దతు తెలుపుతున్న శ్రీరాములు యాదవ్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులను ఫర్మినెంట్ చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. సరూర్ నగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులకుఅయన మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా అందెల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అనే పదాలు లేకుండా చేసి అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నాడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం కేసిఆర్ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని, రోజువారీ పారిశుధ్య పనులు ఆపేస్తే ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. లేకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల ఇంటిముందు చెత్త కుప్పలు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బాణాల ప్రవీణ్, ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు సిద్ధాముదిరాజ్, రాములు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, సుదర్శన్, కిరణ్‌రాజ్ పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయవంతం కావాలని కట్ట మైసమ్మ ఆలయంలో బిజెపి నేతల పూజలు

**రామంతాపూర్,ఆగస్టు 23 ప్రభాతవార్త :** చంద్రయాన్-3 విజయవంతం కావాలని కోరుతూ రామంతాపూర్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ ఆధ్వర్యంలో బుధవారం కట్టమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, రేవు నరసింహా, పడిగం నగేష్, వేముల తిరుపతయ్య, ఆనంద్, తుమ్మలి రవి, లింగం, నరసింహారావు, మంగ,స్వర్ణషిండే తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీహరికోట నుంచి జూలై 14వ తేదిన నింగికెసిన చంద్రయాన్ విజయవంతంగా ల్యాండింగ్ కావడం అభినందనీయమన్నారు. ప్రపంచంలోనే దేశం అద్వితీయ శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావంనుండి పార్టీ అభ్యున్నతికి కృషి : బద్దం పరుశరామ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పరుశరామ్‌రెడ్డి..

**నేరెడ్‌మెట్ ఆగస్టు23 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసానని, మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు లేకుండా తన తోటి కార్యకర్తలతో ఎల్లప్పుడు ముందుండి పార్టీ విజయానికి పాటుపడ్డానని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశరామ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిష్టానం ఆదేశిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న తాము కట్టుబడి ఉంటామన్నారు. కొత్త వ్యక్తులకు అవకాశం కల్పిస్తే మద్దతు ఇవ్వమని, మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తులకే టికెట్టు కేటాయించాలని కోరారు. బి.ఆర్.ఎస్‌లో అసెంబ్లీ స్థానాలకు టికెట్లు కేటాయించే సమయంలో ఇలాంటి సంఘటనలు సాధారణమేనన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయవంతంతో సంబరాలు

**ఎల్.బి.నగర్,ఆగస్టు 23 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సంబరాలు నిర్వహించారు. కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం, నాగోల్, ఆర్కే పురం, సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జాతీయ పతాకాలను పట్టుకొని, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ చేశారు. కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ తన కార్యాలయంలో చంద్రయాన్ కార్యక్రమాన్ని టీవీలో వీక్షిస్తూ జాతీయ పతాకాలతో సంబరాలు జరుపుకున్నారు.

## ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు : అబ్రార్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** అజంపుర డివిజన్‌లో ప్రణాళికబద్దంగా అభివృద్ధి పనులు చేపడుతన్నామని డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని కట్టెలగూడలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించడమే తమ లక్ష్యమన్నారు. కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను డివిజన్‌లో చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడడానికి ఎమ్మెల్యే బలాల సహకారంతో ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన పోరాడుతాం : కార్పొరేటర్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో కార్మికుల పక్షాన పోరాడుతామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. సరూర్ నగర్ సర్కిల్ కార్యలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులకు మద్దతు తెలుపుతూ బుధవారం సర్కిల్ కార్యలయం అవరణలో చెత్తను తొలగించారు. ఈ సంద్భంగా అయన మాట్లాడుతూ ఉదయం లేవగానే కుటుంబాలను, ప్రాణాలను లెక్కచేయకుండా రోడ్లన్నీ శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యంకోసం పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేసేవరకు కలిసి పోరాటం చేస్తామని అన్నారు. మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతంలో శుభ్రం చేస్తూ వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం జీవన్‌రెడ్డి, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, కార్మికులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థిగా రాగిడి దరఖాస్తు



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసిన రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం దరఖాస్తు చేశారు. ఉప్పల్ నుంచి భారీ ర్యాలీతో ఆయన పలువురు పార్టీనేతలతో కలిసి ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం దరఖాస్తు సమర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మల్లికార్జున్ గౌడ్, పి.అంజయ్య, మహ్మద్ రఫీక్, సంజయ్‌జైన్, వినోద్, షేక్ మదర్‌వలీ, పత్తికుమార్, రషీద్, గణేష్‌నాయక్, ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్, రాజేష్, రాజ్యలక్ష్మి, ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌నాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరిగి బిజెపిలో చేరిన అనితానాయక్



తిరిగి పార్టీలో చేరిన అనితానాయక్‌కు కాషాయ కండువా కప్పుతున్న అందెల

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలో చేరిన రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళామోర్చా కార్యదర్శి అనితా నాయక్ తిరిగి స్వంత గూటికి చేరుకున్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో గులాబి గూటికి చేరి 5 గంటలు గడవక ముందే ఆమె మనస్సు మార్చుకొని తిరిగి బిజెపిలో చేరారు. మంగళవారం రాత్రి ఆమె మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ సమక్షంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి కార్పొరేటర్ రాత్లావత్ నీలారవినాయక్ భర్త రవినాయక్‌ల ఆధ్వర్యంలో ఆమె బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములుయాదవ్ ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిఆర్ఎస్‌తోనే రైతులకు న్యాయం : బండారి



బండారి లక్ష్మారెడ్డిని కలిసి అభినందిస్తున్న ఉప్పల్ భగాయత్ రైతు నేతలు

**ఉప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ భగాయత్ రైతు నేతలు ఆకుల మహేందర్, వినోద్‌రెడ్డి, కంచెమీది శివయ్య తదితరుల ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌పరిధిలో ఉన్న రైతులకు ప్రభుత్వం నుంచి తగు సహకారం అందిస్తామని, భగాయత్‌లోని అమ్మవారి ఆలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. లక్ష్మారెడ్డి విజయానికి తమ వంతు కృషి చేస్తామని పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ, నిరంజన్‌చారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వినతి

**హయత్‌నగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలీనల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్‌యాదవ్ జలమండలి జనరల్ మేనేజరుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని దుర్గనగర్, అల్లూరినగర్, గరుడనగర్, చత్రపతికాలనీ, వెంకటేశ్వరకాలనీ, పరమేశ్వరకాలనీ, లక్ష్మిప్రియకాలనీ, బ్లడ్‌బ్యాంక్‌కాలనీ, కమర్షియల్ ట్యాక్స్‌కాలనీ, పద్మాలయకాలనీ, ఇన్ఫర్మేషన్ కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పలుమార్లు కాలనీవాసులు నాయకులకు కోరినా ఫలితం లేదన్నారు. వెంటనే నిధులను మంజూరు చేసి డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాలని కోరారు.

## బిజెపి ముఖ్య నేతల సమావేశం రసాబాసా




బిజెపి ముఖ్యనేతల సమావేశంలో ప్రసంగిస్తున్న అస్సాం ఎమ్మెల్యే మన్‌బ్‌దేఖ

**ఉప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో బిజెపి నియోజకవర్గం సమావేశం రసాబాసాగా జరిగింది. ఉప్పల్‌లోని మహంకాళి కన్వెన్షన్‌లో జరిగిన జరిగిన బిజెపి అసెంబ్లీ ప్రవాస్‌యోజన కార్యక్రమానికి అస్సాం, లక్కింపూర్ ఎమ్మెల్యే మనబ్‌దేఖ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై పోరాటం చేయాలని,మరో వంద రోజులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఉప్పల్‌లో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత పర్వేష్‌సింగ్ గత ఎన్నికల్లో డిపాజిట్‌రాని నేతలకు టిక్కెట్ ఇవ్వవద్దని చెప్పడంతో బిజెపి నేతలకు మధ్య పరస్పరం వాగ్వివాదం జరిగింది. దీంతో సమావేశంలో కొద్దిసేపు నేతల మధ్య విమర్శలు, ఆరోపణలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, అర్బన్ జిల్లా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, సీనియర్ నాయకులు పద్మారెడ్డి, రవినాయక్, మహేష్, గొరిగె కృష్ణ, రావుల బాలకృష్ణ, వినోద్, రమేష్‌యాదవ్, అనుముల మహేష్, గోనె శ్రీకాంత్, బండారు వెంకట్రావ్, ఆర్.దేవేందర్‌రెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం : బండారి లక్ష్మారెడ్డి



మనోజ్ కాలనీ సమస్యలను వివరిస్తున్న కాలనీ అధ్యక్షులు శివరాజ్ బృందం

**కుషాయిగూడ, ఆగస్టు 23 ప్రభాతవార్త :** కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ బిఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ మనోజ్ ఎంక్లేవ్ లో నెలకొన్న సమస్యలపై కాలనీ అధ్యక్షులు శివరాజ్ బృందం కలిసి వివరించారు. ప్రధానంగా బ్రిడ్జ్ నిర్మాణం కారణంగా కాలనీ వద్ద రిటర్నింగ్ వాల్ లేని కారణంగా మట్టి కూలిపోయి రోడ్లు దెబ్బతిని కాలనీ సమస్యలకు కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి నరసింహారావు కోశాధికారి ప్రభాకర్‌రావు, పవన్,కాజా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థిగా గొప్ప నాయకుడికి టికెట్ ఇవ్వడం హర్షనీయమని కాలనీ అధ్యక్షులు శివరాజ్ పేర్కొన్నారు. తమ పూర్తి మద్దతు అందజేస్తామని స్పష్టం చేశారు.

## ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థిగా రాగిడి దరఖాస్తు

**ఉప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం దరఖాస్తు చేశారు. ఉప్పల్ నుంచి భారీ ర్యాలీతో ఆయన పలువురు పార్టీనేతలతో కలిసి ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం దరఖాస్తు సమర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మల్లికార్జున్ గౌడ్, పి.అంజయ్య, మహ్మద్ రఫీక్, సంజయ్‌జైన్, వినోద్, షేక్ మదర్‌వలీ, పత్తికుమార్, రషీద్, గణేష్‌నాయక్, ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్, రాజేష్, రాజ్యలక్ష్మి, ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌నాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బెంగుళూరు ఎమ్మెల్యే రవి సుబ్రమణ్యం

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని కనకదుర్గ కన్వెన్షన్‌హాల్‌లో బుధవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బెంగుళూరు టౌన్ నుండి 4సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రవి సుబ్రమణ్యం హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, సుధాకర్‌శర్మ, దేవేందర్‌రెడ్డి, యాదగిరియాదవ్, సూల ప్రభాకర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాతగౌడ్, కోడూరు సోమేశ్వర్, గాజుల మధు,కార్పొరేటర్లు పసునూరి బిక్షపతిచారి,కీసర హరినాథ్‌రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి, భీమ్‌రాజ్, మద్ది సబితారాజశేఖర్‌రెడ్డి, పెండ్యాల శివపార్వతి, కరుణానిధి, బచ్చనమోని పద్మనర్సింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు పర్మనెంట్ చేయాలి

**ఉప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** గ్రేటర్ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులకు పర్మనెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి,దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, విజయారెడ్డిలు పేర్కొన్నారు. గ్రేటర్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా ప్లకార్డులతో వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచకుండా ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తుందని, గత 5 రోజులుగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని, దీనిపై ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వార్డులలో సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న తదితరులు

**హయత్‌నగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయించి అన్ని వార్డులలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ చెవులస్వప్న అన్నారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ గ్రామం 21వ వార్డులోని శ్రీపాదనగర్, వీకర్‌సెక్షన్ కాలనీలలో 60 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రైనేజీ పనులను ఆమె వైస్ ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి,కౌన్సిలర్ ఒరుగంటి సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వెనుకబడిన కాలనీలకు ప్రత్యేక నిధులను కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జోర్కా గీత, నాయకులు చామ విజయశేఖర్‌రెడ్డి, ఒరుగంటి కొండల్‌గౌడ్, జోర్కా శ్రీరాములు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సమిష్టిగా కృషి బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి : మంచిరెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ జెండా మరోసారి ఎగరేసేందుకు కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పలువురు లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. సూచించారు.

**కమ్మగూడలో...** కమ్మగూడ 19వ వార్డు పరిధిలో శ్రీ విశ్వకర్మ సంఘం భవనాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన అభివృద్ధి కొరకు అదనంగా 10 లక్షల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేశానని పేర్కొకన్నారు. ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన 100 మంది విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, మహిళలు ఎమ్మెల్యే సంక్షేమంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నాయకులు జక్క రామ్‌రెడ్డి,కౌన్సిలర్ కొంద్రు మల్లేశ్, రామావత్ కళ్యాణ్‌నాయక్, కందాడ లక్ష్మారెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మేతరి అశోక్, మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తాళ్లపల్లి మోహన్ గుప్తా, నారని కవిత శేఖర్‌గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డికి పితృ వియోగం



డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తీగల విక్రంరెడ్డికి పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి నాటి ఉమ్మడి జిల్లెలగూడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, మీర్‌పేట్ మాజీ పోలీస్ పటేల్ తీగల సత్యనారాయణరెడ్డి (80) బుధవారం తన స్వగృహంలోనే ఆయన తీవ్ర గుండె నొప్పి రావడంతో కుప్పకూలిపోయి తుదిశ్వాస విడిచారు. ఆయన 1988 నుండి 1994 వరకు సర్పంచ్‌గా పని చేశారు. అయితే సత్యానారాయణరెడ్డి హఠాన్మరణం చెందారని విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట్‌కు వచ్చి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి విక్రంరెడ్డిని పరామర్శించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బడంగ్‌పేట్, మీర్‌పేట్ మేయర్లు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ముదావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లకు చెందిన పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నాయకులు, జిల్లెలగూడ, మీర్‌పేట్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సత్తిరెడ్డికి నివాళులర్పించి విక్రంరెడ్డిని పరామర్శించారు.

## పేదలకు ఆపన్న హస్తం సిఎం సహాయనిధి



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**మలక్‌పేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు ఆపన్న హస్తం అందిస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేటలోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలను అందించడానికి సిఎం సహాయనిధి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనా న్నరు.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు : కాచం



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న కాచం సత్యనారాయణ గుప్త

**ఎల్.బి.నగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. షాద్‌నగర్ వైశ్య కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో పిల్లల్ని చదివించలేక పోతున్న విషయం తెలుసుకున్న సత్యనారాయణగుప్తా శ్రీనివాస్ కూతురు మౌనిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫీజు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో ఎవరూ చదువును మధ్యలో ఆపవద్దనే ఉద్దేశంతో విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సాయం అందజేశామన్నారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరి రమేష్‌గుప్త, తేలుకుంట్ల రాంబాబు గుప్త, ప్రకాష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## పేద అడబిడ్డల పెళ్లికి అండ : ఉప్పల ఫౌండేషన్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** పేద ఆడబిడ్డల పెళ్ళికి ఉప్పల ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌కి చెందిన వరలక్ష్మి, ఓల్డ్ సిటీకి చెందిన భవాని వివాహానికి ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా పుస్తె మెట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో వధువుల కుటుంబ సభ్యులు, సిద్దిపేట జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షులు ఎస్సీ.సంతోష్,కైలాస ప్రభాకర్, నాగేంద్రం, వుత్తునూరి సంపత్, మాడిశెట్టి సదానంద్‌గుప్త, నోముల రాజుగౌడ్, పద్మాగౌడ్, ముహమ్మద్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.